క్లుప్తంగా

చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

టేక్మాల్(మెదక్): టీఎస్‌సీపీఎస్‌ఈయూ తలపెట్టిన సీపీఎస్ సంకల్ప యాత్రకు సంబంధించిన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను సోమవారం టేక్మాల్ ఎంఆర్‌సీలో ఆవిష్కరించారు. ఈనెల 27న మెదక్ జిల్లాలో ప్రవేశిస్తున్నందున బైక్ ర్యాలీ, ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, హక్కుల సాధన కోసం తలపెడుతున్న కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం వసంత, మండలంలోని ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమీరుద్దీన్, సహదేవ్, శ్రావణ్ కుమార్, చాంద్ పాషా, రమేశ్, శ్రీనివాస్, వెంకటరమణ, దుర్గయ్య, హరీశ్, వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి

నర్సాపూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుతాడి నర్సింలు కోరారు. ఆయన పలువురు నాయకులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ కావడంతో ప్రజలు అస్వస్థతకు గురవుతుంటారని, అందుకు అనుగుణంగా జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ నాయకుడు జనార్దన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మురికి కాల్వలు నిర్మించాలి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నుంచి చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై మురికి కాల్వలు నిర్మించాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు మండల కేంద్రం నుంచి చల్మెడ గ్రామానికి వెళ్లే దారిలో మురికి కాల్వలు లేకపోవడంతో రోడ్డుపై నుంచి వర్షపు నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని, ఇకనైనా గ్రామ పంచాయతీ పాలకవర్గం చొరవ చూపి మురికి కాల్వలునిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వరినాట్ల పరిశీలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): వరి సాగులో రైతులు కాలి(గాలి)బాటలు వదులుకోవాలని ఏఓ బాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని బండపోతగల్, సోమక్కపేట్, అంతారం గ్రామాలలో వరి నాట్లు వేస్తున్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి నాటు వేసే సమయంలో ప్రతీ 2 మీటర్లకు 20 సెం.మీ. ల వెడల్పు గల దారులు వదులుకొన్నారు. దీంతో పంటలో వచ్చే సుడి దోమ బారిన పడకుండా పంటను కాపాడుకోవచ్చన్నారు. డీఏపీ 20:20:0:13 వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. దీంతో పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): హరితహారం లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. సోమవారం ఆమె చిలప్‌చెడ్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో నాటే లక్ష మొక్కల లక్ష్యాన్ని సాధించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. అదే విధంగా చెరువు కట్టలపై మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టాలి

మెదక్ కలెక్టరేట్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న నిరుపేద గృహాలను మాత్రమే క్రమబద్ధీకరించాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ నాయకులు గణేశ్, గోపాల్ నాయక్, ప్రభాకర్, ప్రవీణ్, కుమార్, గంగారం పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి

తూప్రాన్: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆగస్టు రెండో వారంలో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సర్గల పరశురాములు మాదిగ కోరారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద మాట్లాడుతూ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్ చేపట్టే మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): కొట్టాలలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొట్టాలలో రూ. 18లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈసారి వర్షాలు బాగా కురుస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గిరిజన తండాలు, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. అలాగే కొట్టాలలో మైనార్టీలకు, క్రైస్తవులకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్ గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, నాయకులు గౌరిరెడ్డి, గౌరై వెంకట్‌రెడ్డి, పాస్టర్ భూషణ, మాజీ సర్పంచ్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: సమస్యలు పరిష్కరించేలా చూడాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూపరాణి, జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, పీటీఐలు, కేజీబీవీ, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు ఎమ్మెల్యేను కలిసి తమకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలయ్యేలా చూడాలని వారు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సుధాకర్, రూప, నర్సింహచారి, భైరవ్‌రెడ్డి, విశ్వకాంత్, పాపయ్య, గోపాల్, కృష్ణ, శ్వేత తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



ఒకటో వార్డులో మురుగు కాల్వను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, అధికారులు

రామాయంపేట(మెదక్): పట్టణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ అన్నారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పాలకవర్గం సభ్యులతో ఒకటో వార్డులో పర్యటించారు. కాలనీలో పాలకవర్గం సభ్యులు సీసీ రోడ్లతోపాటు మురుగు కాల్వలను పరిశీలించారు. దళితవాడలో నెలకొన్న సమస్యల విషయమై కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆసరా పింఛన్లతోపాటు గృహలక్ష్మి పథకంకింద ఇళ్ల మంజూరు చేయాలని పలువురు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. పాక్షికంగా శిథిలమైన ప్రాథమిక పాఠశాలను చైర్మన్, తదితరులు సందర్శించారు. మన ఊరు – మన బడి పథకం కింద ఈ పాఠశాల అభివృద్ధికి ఏడాది క్రితం రూ. 17 లక్షలు మంజూరైనా ఇంతవరకు పనులు ప్రారంభించలేదని కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లలో పరిశుభ్రత పాటించాలని, నీరు నిలువ ఉండకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజు, దేమె యాదగిరి, అనిల్‌కుమార్, చిలుక గంగాధర్, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కౌడిపల్లి(నర్సాపూర్): సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పెద్దులు

కౌడిపల్లి(నర్సాపూర్): వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ అమలు చేయడంతో సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దులు అన్నారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేస్తూ జీఓ విడుదల చేసింది. దీంతో కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చిత్రపటానికి వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం సభ్యులు మంజుల, అనిత, ఉదయ్‌కుమార్, చంద్రమౌళి, వెంకటేశం, మల్లేశం, దానయ్య, బూదయ్య, రఘుపతి పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వారిలో వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షుడు పాపయ్య, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు పోచయ్య, గౌరవ అధ్యక్షుడు నర్సింలు, మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న జీఎమ్మార్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

తూప్రాన్: మండలంలోని అల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై సోమవారం జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శుభ్రమైన నీటిని తాగడం, చేతులను సబ్బుతో కడుకోవడం ద్వారా అనేక రోగాల రాకుండా అరికట్టవచ్చునని ఈ సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ వివరించారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్ సరఫరా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, ఉపాధ్యాయురాలు పద్మావతి, సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న రేణుకుమార్

మనోహరాబాద్(తూప్రాన్): మెదక్ అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లును సోమవారం మండలంలోని గౌతోజిగూడ ఉప సర్పంచ్, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేణుకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల నూతన తహసీల్దార్ చరణ్‌సింగ్‌ను సోమవారం దళిత సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు యాదగిరి, అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, వార్డు సభ్యులు రాము, యాదవ సంఘం నాయకులు శంకర్ యాదవ్, బాలపోచయ్య పాల్గొన్నారు.

కూలిన ఇళ్లు



నవాబుపేటలో కూలిన ఇల్లు

శివ్వంపేట(నర్సాపూర్): ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థకు చేరిన ఇళ్లు కూలిపోయాయి. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 26 ఇళ్లు పాక్షికంగా, మరో 3 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి. సోమవారం కూలిన ఇళ్లను రెవెన్యూ సిబ్బంది పరిశీలించి వివరాలు నమోదు చేశారు. ఈ వివరాలను ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు మండల అధికారులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని పలు గ్రామాల్లో కూలిన పురాతన ఇళ్లకు సంబంధించి వివరాలను సోమవారం ఆర్ఐ నవీన్ సేకరించారు. మండలంలోని శేరిపల్లిలో సర్పంచ్ చెప్యాల మల్లేశంతో కలిసి ఆర్ఐ కూలిన ఇళ్లను పరిశీలించారు.

పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 42 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులను చేయించాలన్నారు. ప్రజల కోసం పార్టీలను పక్కనపెట్టి పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



నర్సాపూర్: చెక్కులు అందిస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు అండగా ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హవేళీఘనపూర్: సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి సాకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్దుల్‌వాయి ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నర్సాపూర్ పట్టణాభివృద్ధికి కృషి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని పలు కార్యక్రమాల్లో హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా రామాయంపేటలో బీఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పట్టణాధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిషోర్, జయరాజ్, సుంకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

కేవీకే శాస్త్రవేత్త రవికుమార్



నీరుపట్టి వాలిపోయిన పత్తి పంట

కౌడిపల్లి(నర్సాపూర్): వర్షాలు అధికంగా కురుస్తున్నందున రైతులు పంట నష్టపోకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తునికి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్త రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, పత్తి పంటలో సాళ్ల మధ్య నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వతో పత్తి మొక్కలు పసుపు రంగులోకి మారే ప్రమాదముందని, దీని నివారణకు మొక్క వయసును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి చల్లుకోవాలన్నారు. పంట ఎదుగుదలకు వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ కలిపి మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. వేరుకుళ్లు తెగులు సోకకుండా 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజిమ్ లీటర్ నీటిలో కలిపి మొక్కల మొదట నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో అధిక తేమతో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలు ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుందని, దీని నివారణకు పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19, 10 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కలపై స్ప్రే చేయాలన్నారు. వర్షాలు తగ్గాక అదనపు మోతాదుగా ఎకరాకు 20-25 కిలోల యూరియా, 15 నుంచి 20 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్‌ను చల్లుకోవాలన్నారు. కత్తెర పురుగు నివారణకు క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ లేదా స్పైనటోరం 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు. వరి నారు దెబ్బతింటే దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను విత్తుకోవాలని, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ + మానుకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): అర్హులైన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఏఓ రాజేశ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16 వరకు నూతనంగా పట్టాపాస్‌బుక్స్ వచ్చిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓలను సంప్రదించి రైతుబీమాకు దరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పాపన్నపేట(మెదక్): ఈనెల 30 లోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

◆ ఈవీఎంలపై అవగాహన

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఈవీఎంల గురించి సోమవారం అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై ప్రజలకు మొబైల్ వ్యాన్ సిబ్బంది వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సాదక్, ఆర్ఐ కిషన్, బీఎల్‌ఓలు ఉన్నారు.

◆ చిలప్‌చెడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా మహేశ్‌కుమార్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా మహేశ్‌కుమార్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతకు ముందు గజ్వేల్‌లో విధులు నిర్వర్తించారు.

◆ కార్మికులకు రేయిన్‌కోట్స్ పంపిణీ

తూప్రాన్: మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్‌కోట్స్‌ను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ సీపీఎస్ రద్దు చేయకుంటే ఉద్యమం

పాపన్నపేట(మెదక్): సీపీఎస్‌ను రద్దు చేయకుంటే ఉద్యమం తప్పదని సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రమేశ్ అన్నారు. మండల కేంద్రం పాపన్నపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో కలిసి సీపీఎస్ రద్దు వాల్ పేపర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాధవ్‌రెడ్డి, రాజు, హీరాలాల్, సిద్ధయ్య, నరేందర్, బాలమల్లు, వెంకట్‌రాంరెడ్డి, లెక్చరర్‌లు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): సీపీఎస్‌ను పునరుద్ధరించాలని కంట్రీబ్యూటరీ పింఛన్ స్కీం సాధన సమితి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. సోమవారం జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులతో కలిసి సీపీఎస్ సాధనకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆందోళనలో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రమేశ్, ప్రతినిధులు వెంకటస్వామి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

◆ ఉచిత మందుల అందజేత

మనోహరబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో టీబీ బాధితులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత మందుల కిట్‌ను అందించారు. డాక్టర్ జోత్స్న సీహెచ్ఓ బాలనర్సయ్య పాల్గొన్నారు.

◆ చెత్త సేకరణ అడ్డుకున్న కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్‌లో చెత్త సేకరిస్తున్న తాత్కాలిక సిబ్బంది పనులను కార్మికులు అడ్డుకున్నారు. గ్రామ పంచాయతీ తీరును తప్పుపడుతూ కార్మికులు చెత్త తరలింపును సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకోగా పోలీసులు వచ్చి వారిని ట్రాక్టర్‌కు అడ్డు తొలగించి చెత్తను తరలించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆసీఫ్, స్వామి, అంజయ్య, రమేశ్, రాములు, మహేందర్‌లు తెలిపారు.

◆ స్వయం ఉపాధికి ఐటీసీ నిధులు

శివ్వంపేట(నర్సాపూర్): అనాథలు, దివ్యాంగులు, పేద ప్రజల కోసం ఐటీసీ అందిస్తున్న సహాయం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మనోహరాబాద్ మండలంలో ఉన్న ఐటీసీ పరిశ్రమ ఆధ్వర్యంలో మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో ఉన్న అనాథ మహిళలు, దివ్యాంగులు, పేద వారిని గుర్తించి స్వయం ఉపాధి కల్పిస్తామని ఎంపీపీ అన్నారు. మండలంలోని పేద వారిని ఆదుకునేందుకు ఐటీసీ పరిశ్రమ కోటి రూపాయలు కేటాయించడంపై యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గూడూర్ గ్రామంలో కార్యాలయం ఏర్పాటు చేశామని ఐటీసీ పరిశ్రమ సిబ్బంది చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

◆ బాలల హక్కులను పరిరక్షించాలి

కొల్చారం(నర్సాపూర్): బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ అన్నారు. బాలల హక్కులను పరిరక్షణకు కై లాష్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొంగోడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించామని తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాలు చేయొద్దని, వాటిని అరికట్టుదామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, పాఠశాల చైర్మెన్ గోపాల్, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఖాజా, యాదగిరి, ప్రవీణ్, రమేశ్, ప్రాథమిక పాఠశాల చైర్మెన్ స్వామి, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, యశోద, అంగన్‌వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు.

◆ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

కొల్చారం(నర్సాపూర్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సంఘర్షణ సైకిల్ యాత్ర చేస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు జగన్ అన్నారు. ఆదివారం టేక్మాల్ మండలంలో ప్రారంభమైన సైకిల్ యాత్ర సోమవారం మండలానికి చేరుకుందని జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ సంఘాల బలోపేతానికి శిక్షణ

నర్సాపూర్‌రూరల్: మహిళా సంఘాల బలోపేతానికి వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జాన్ కెనడి తెలిపారు. సోమవారం నర్సాపూర్ మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మండల సమైక్య సమావేశానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ మండలాన్ని రెండో విడత మోడల్ మండల్ కాన్సెప్ట్ కింద ఎంపిక చేసినట్లు చెప్పారు. మండలంలోని అన్ని సంఘాలు, గ్రామ సంఘాల సంస్థాగత బలోపేతానికి వివిధ రకాల శిక్షణలు ఇస్తామని తెలిపారు. ఏపీఎం గౌరీశంకర్, సీసీలు దేవిసింగ్, రవీందర్, ప్రవీణ, ఆంజనేయులు, సమత, అకౌంటెంట్ మల్లేశం, ఆపరేటర్ సురేశ్, ఎమమత, అనిత పాల్గొన్నారు

◆ ‘వేధింపులు మానుకోవాలి’

మెదక్ కలెక్టరేట్: తమపై ఫారెస్ట్ అధికారులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ శివ్వంపేట మండలంలోని గంగరాయిపల్లి తండా చెందిన గిరిజనులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఫారెస్ట్ అధికారులు నుంచి తండాకు చెందిన 15 కుటుంబాలకు చెందిన భూములకు కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గిరిజనులకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో శ్రీను, రమేశ్, నరేశ్, శంకర్, పాపమ్మ, సేవలాల్, యాంకి తదితరులు పాల్గొన్నారు.

◆ మండలంలో రేషన్ గడువు పెంచాలి

చిన్నశంకరంపేట(మెదక్): రేషన్ గడువు పెంచాలని మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు శంకర్, బాలయ్య కోరారు. మండలంలోని గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీకి ఈ నెల 26 కటాఫ్ డేట్‌గా అధికారులు ప్రకటించడంతో ఆందోళన నెలకొంది. ఈ నెలలో 1తేదీ వరకు రావాల్సిన రేషన్ బియ్యం 20 వరకు రేషన్ షాప్‌లకు బియ్యం చేరుకోలేదు. వర్షాలు పడుతుండడడంతో బియ్యం సరాఫరాలో ఇబ్బందులు నెలకొన్నాయి. శనివారం కొన్ని , ఆదివారం మరిన్ని గ్రామాలకు రేషన్ బియ్యం చేరుకోగా వినియోగదారులకు సోమవారం బియ్యం పంపిణీ చేశారు. అధికారులు గడువును ఈ నెల 26నకటాఫ్ డేట్‌గా ప్రకటించారు. అధికారులు రేషన్ బియ్యం అందించేందుకు సమయం ఇవ్వకుంటే వినియోగదారుల నుంచి ఇబ్బందులు తలెత్తనున్నాయని, వెంటనే కటాఫ్ డేట్‌ను నెలాఖరు వరకు పొడిగించాలని మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు శంకర్, బాలయ్య కోరారు.

◆ నిబంధనలు అమలు చేయాలి

నర్సాపూర్: ఎన్నికల విధుల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు పాటించాలని మండల తహసీల్దార్ ఆంజనేయులు బూత్ లెవెల్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం పట్టటణంలోని శ్రీవిష్ణు ఫార్మసి కాలేజీలో (వైపర్) బీఎల్ఓల సమావేశం నిర్వహించారు.